

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

16 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు: 3

## ఎంబీబీఎస్ సీటు సాధించిన మాజీ ఎంపీపీ కుమార్తె యాతాకుల వేరోనిక

**ఆనందములో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కుటుంబ సభ్యులు**



**కోదాడ - అక్టోబర్ 15 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు దంపతుల పెద్ద కుమార్తె యాతాకుల వేరోనిక ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీట్ సాధించి మండల విద్యార్థుల కు ఆదర్శంగా నిలిచింది, ఎంబిబిఎస్ (డాక్టర్ )సీటు సాధించడం ప్రతి విద్యార్థి కి ఒక కల అని తన కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు జ్యోతి, మధు బాబు ఆనందం వ్యక్తం చేశారు, వేరోనికా మాట్లాడుతూ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేను ఈ సీటు సాధించానని అన్నారు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల మండలంలో తన సన్నిహితులు బంధువులతో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు , అధికారులు, అనధికారులు, మండల ప్రజలు శు భాకాంక్షలు తెలియ జేశారు.

## పీఆర్సీపై తాత్సారం చేస్తే

# మరో ఉద్యమం తప్పదు

- **ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**



**నల్గొండ, అక్టోబర్ 15 (సత్య నిష్ట):** పీఆర్సీ అమలులో ప్రభుత్వం ఇంకా తాత్సారం చేస్తే మరో ఉద్యమం తప్పదని పీఆర్టీయూ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి హెచ్చరించారు. నల్గొండలోని జీఎం గార్డెన్ లో బుధవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పుల్లూరి దామోదర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ - పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు, ఉద్యోగుల ఆరోగ్య పథకంలోని లోపాల నివారణతోపాటు గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో పలుమార్లు గొంతు వినిపించానన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సెప్టెంబర్ 1న 35 వేల మంది ఉపాధ్యా యులతో ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించామని, సమస్యలు పరిష్కరిం చకపోతే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిక్షం గౌడ్ రాజోయ్ - వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థిగా చిట్యాల బిక్షం గౌడ్ ను ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 15 ఏళ్లుపాటు అధ్యక్షుడిగా పనిచేసిన ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు పుల్లూరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 72 వేల మంది సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయ సంఘంగా పీఆర్టీయూ నిలిచిందని, సంఘం ఆవిర్భావం నుంచి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల బిక్షం గౌడ్ మాట్లాడుతూ తనను అభ్యర్థిగా ప్రకటించిన శ్రీపాల్ రెడ్డికి, రాష్ట్ర సర్వసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిరుద్యోగుల గళాన్ని గొంతుకగా మారి పోరాడుతానన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పీఆర్టీయూ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి, గుండా లక్ష్మణ్, జగన్మోహన్ గుప్తా, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కారం నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానరెడ్డి, గీత, త్రివేణి, విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య, అనితా రెడ్డి, సునీతతోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, వేలాది మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ గారిని కలిసిన ఎన్ఎస్యూఐ నేతలు

- **నూతన బాధ్యతలపై సమాచారం..**
- **అభినందించిన ఎమ్మెల్యే**



**దేవరకొండ-అక్టోబర్ 15 (సత్య నిష్ట):** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారిని నూతనంగా నియమితులైన ఎన్ఎస్యూఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రామావత్ సేవా నాయక్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్ బుధవారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు అప్పగించిన నూతన బాధ్యతల వివరాలను ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ గారు నూతన పదాధికారులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చురుకుగా పనిచేస్తూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలో ఎన్ఎస్యూఐని మరింత బలోపేతం చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నిఖిల్, గోయల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా పోతుల జ్ఞానయ్య నియామకం

- **కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**



**సత్యనిష్ఠ ఆర్ సి హుజుర్నగర్:** సూర్యాపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా హుజూర్‌నగర్‌కు చెందిన పోతుల జ్ఞానయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేయడమే లక్ష్యంగా పోతుల జ్ఞానయ్య ముందుకు వెళ్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలను, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న తీరును గుర్తించి ఈ బాధ్యత అప్పగించడంపై హుజూర్‌నగర్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పోతుల జ్ఞానయ్య మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, వారికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక నమస్కారాలు తెలిపారు. తనకు సహకరించిన వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## రైతు సంఘం అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి

- **ములకలపల్లి రాములు**

**కోదాడ - అక్టోబర్ 15 (సత్యన్నిష్ఠ)** వీర తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ లో జరిగే అఖిల భారత 36వ రైతు మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలో మహాసభలు జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటలా పురిటిగడ్డ నల్లగొండలో మొట్ట మొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో జరుగు తున్నయని వారన్నారు. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగు తుందని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి లక్షల మంది రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు తరలి వచ్చి ఈ యొక్క బహిరంగ సభను జయప్రదం చేయగలరని వారన్నారు. యొక్క ఆలిండియా మహాసభకు దేశ నలుమూలల నుండి 1500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, సిఐటి యు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచంపల్లి రమణారావు పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ-అక్టోబర్ 15( సత్యనిష్ట): తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ పోచంపల్లి రమణ రావు  జన్మదిన వేడుకలు నల్గొండ జిల్లా కేంద్రంలో చాలా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘాల నాయకులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన సంఘ నాయకులు రమణ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు గారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా ఎలాంటి అవసరం ఉన్న గాని నేనున్నాను అని చెప్పారు. ఇట్టి జన్మదిన వేడుకలలో ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు, సహకోశాధికారి గూడ రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గూడ జయరాం, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, సభ్యులు గూడ రాజు, వేదాంతం శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఔరవాణి గ్రామంలో కొత్త ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణం



నార్కట్పల్లి-అక్టోబర్ 15 ( సత్య నిష్ట): ఔరవాణి గ్రామంలో కొత్త ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం నిర్మించడం జరిగింది.ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ పెద్దలు ముప్పిడి మారయ్య, గ్రామోజీ వెంకటేశ్వర్లు, ముప్పిడి ఎల్లయ్య, ముప్పిడి లింగాలు, ముప్పిడి రాములు, ముప్పిడి కృష్ణయ్య, ముప్పిడి అంజయ్య, ముప్పిడి అశోక్, ముప్పిడి నాగయ్య, ముప్పిడి గోపాల్, ముప్పిడి సైదులు, శివ, ముప్పిడి రవి, ముప్పిడి జగాలు, ముప్పిడి నరసింహ, ఎక్కురి బుచ్చయ్య, ఎక్కురి నరసింహ, బొంతల రవి, బొంతల శీను, శ్రద్ధా ప్రకాష్, పురం గురువయ్య, బాబురావు, బొప్పని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ చరిత్ర

గతంలో 20 సంవత్సరాల క్రితం సీపీఎం హయాంలో గ్రామ సర్పంచ్ ఎస్సార్ వెంకటేశ్వర్లు  హయాంలో 100 ప్లాట్లు మాకు ఇచ్చారు. ముఖ్యంగా ఈ కాలనీ 6 సంవత్సరాల క్రితం ఔరవాణి గ్రామ రైతులందరూ రైతు వేదిక కట్టాలని ప్రయత్నించగా, ఆ సమయంలో ఈ కాలనీ నివాసులందరం ఏకమై మాకు తోడుగా పీఆర్పీఎస్ అధ్యక్షుడు నూనె వెంకటస్వామి గారిని రప్పించి ఎమ్మార్వో గారికి, ఆర్డీఓ గారికి, కలెక్టర్ గారికి ఫిర్యాదు ఇవ్వగా వారందరూ మాకు సహకరించి ఈ కాలనీని మాకు అప్పగించారు. ఇందులో జక్కలి  పరమేష్  ప్రస్తుత ౦ంసర్పంచ్ దౌర్జన్యంగా ఆక్రమించే ప్రయత్నం చేశారు.

### కోదాడ నియోజక వర్గం లోని, 6 మండలాలను

# కరువు మండలాలుగా ప్రకటించాలి

- సాగునీటి కొరత కారణంగా ఎండిపోతున్న పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలి
- పంట నష్టానికి గురైన రైతులకు నష్టపరిహారం అందించాలి
- వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన రైతు కూలీలకు వెంటనే కరువు భత్యం అందివ్వాలి
- కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ-అక్టోబర్ 15 (సత్యనిష్ట)** కోదాడ నియోజక వర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండి పోతున్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని, నియోజకవర్గ పరిధి లోని 6 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం తీవ్ర కష్టాలు పడుతున్నప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం ముందుస్తు జాగ్రత్తలు తీసు కోలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో ఆశలతో పెట్టుబడులు పెట్టి, అప్పుల పాలై పంటలు సాగు చేస్తే, అవి కళ్లెదుటే ఎండి పోతుంటే గుండెలు ఆగిపోతు వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తట్టు కోలేని రైతులు అప్పులు చేసి మరీ వాటర్ ట్యాంకర్లు, జనరేటర్లు తెచ్చుకుని పంటలను కాపాడు కునేందుకు నానా తంటాలు పడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి కనికరం లేదన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన రైతు బంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలు ఏవీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ కూడా గాలికి కొట్టుకు పోయిందని మండి పడ్డారు. ప్రభుత్వం రైతుల ప్రాణాలు గాలికి వదిలేసి, విలాసాల కోసం, విదేశీ పర్యటనల కోసం, ఫుట్ బాల్ మ్యాచుల కోసం వందల కోట్లు వృధాగా ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఆ వృధా ఖర్చులను తగ్గించుకుని, ఇబ్బందుల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని హెచ్చరించారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి సామాన్య ప్రజల వైపు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కోదాడ నియోజక వర్గంలోని కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని మండలాలను కరువు మండలాలుగా తక్షణమే ప్రకటించాలి, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి, పారదర్శకంగా పంట నష్టంపై సమగ్ర అంచనా వేసి ఎండి పోయిన పంటలకు తక్షణమే నష్ట పరిహారం ప్రకటించి, అప్పుల పాలైన రైతులను ఆర్థికంగా ఆదు కోవాలి. వ్యవసాయ పనులు లేక పూట గడవని పరిస్థితుల్లో ఉన్న రైతు కూలీలకు కరువు భత్యం లేదా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలనీ కోరుతూ ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతాంగానికి, కూలీలకు భరోసా కల్పించాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి



**మిర్యాలగూడ-అక్టోబర్ 15 (సత్య నిష్ఠ):** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గల జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన విజయాలను, యువతకు అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను స్మరించుకున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, విద్య, విజ్ఞానం, సేవాభావంతో



సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన ఆశయాలను గుర్తుచేశారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో దేశభక్తి, సేవాభావం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా తెలిపారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

- **యువతలో స్ఫూర్తిని నింపడానికి విశేష కృషి చేసిన మహనీయుడు**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్-అక్టోబర్ 15( సత్య నిష్ఠ):** అణు శాస్త్ర రంగాల్లో విశేష కృషి చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. భారత రాష్ట్రపతిగా దేశ ప్రజలకు సేవలందించడంతో పాటు, విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా వారిని ప్రోత్సహించారని తెలిపారు. "కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. నిరాడంబర జీవితం, దేశభక్తి, అంకితభావం, విజ్ఞానంపై ఆయనకున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం ఆశయాల ను కొనసాగిస్తూ యువత విద్య, విజ్ఞాన రంగాల్లో రాణించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ యర్రబెల్లి దుర్గయ్య రజక నక్క నాగరాజు ముదిరాజ్ యర్రబెల్లి నాగరాజు బంటు జస్వంత్ రవి సైదా నాయక్ నాగరాజ్ కోటి లవన్ బాలరాజ్ జశ్వంత్ శ్రీలత నందిని భార్గవి సునీత రజిత నాగలక్ష్మి విజయలక్ష్మి రాంబాబు యాదవ్ శ్రీనివాస్ వంశీ రమేష్ అశోక్ శ్యామ్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి నెమలిపూర్ మీదుగా చెర్కుపల్లి వరకు బస్సు నడపాలి



**దేవరకొండ-అక్టోబర్ 15 (సత్య నిష్ఠ)** తాటికోల్,దాసరి నెమలిపూర్,ఖానాపూర్ మీదుగా చెర్కుపల్లి వరకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ దేవరకొండ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్నం సమయంలో అనుకూలమైన బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ రఫియా బషీర్,గ్రామ పెద్దలు జహంగీర్ అలీ, ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చిరకాలం సేవలు అందించే టి.ఆర్.వి.కె కు స్థలం మంజూరు

- **ఏర్పాటుకు ఉన్నత కృషి చేయండి**
- **రైతు ముఖ్య నాయకులు**



**జగిత్యాల-అక్టోబర్ 15 (సత్య నిష్ఠ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు నూతనంగా మంజూరైన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి.ఆర్.వి.కె) కు జిల్లాలో 30 ఎకరాల స్థలం కేటాయించాలని రైతు ముఖ్య నాయకులు కోరారు. వ్యవసాయ యోగ్యమైన భూమిని యుద్ధప్రాతిపదికన కేటాయించేందుకు ప్రత్యేక చొరవ చూపి ఏర్పాటుకు తగిన కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ద్వారా రైతు రాష్ట్ర నాయకులు వేముల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ముఖ్య నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చే రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలు అంశాలు చర్చించారు. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ డా. తిరుపతి గారు దీని ఆవశ్యకతను వివరించి మంజూరు పత్రాలను అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు యూనివర్సిటీ ఉన్నతాధికారితో మాట్లాడి స్థలం మంజూరు విషయం చర్చించి స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారితో మాట్లాడి స్థలం మంజూరుకు ఆదేశాలు ఇస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వేముల కరుణాకర్ రెడ్డి, ఎన్నం మధుకర్ రెడ్డి, కోస్న బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**కోదాడ-అక్టోబర్ 15 (సత్యనిష్ఠ)** స్థానికంగా దసరా పర్వదినం సందర్భంగా ఆర్ స్పోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఎస్సై తేజస్విని, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేపాల రాకేష్, ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభను చాటు కోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే ముందుగా మండల, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు.క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఇక ముందు కూడా సహకరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నడిగూడెం కళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగాపనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.నగదు బహుమతులను ప్రకటించిన దాతలను అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమానికి వచ్చిన దాతలను పట్టు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజస్విని, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నూనె నాగన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, కాసాని శివ, కాసాని వెంకన్న వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మిరాజ్ ఉద్దీన్, పాతకోట్ల ప్రకాష్, మధు, నిర్వాహకులు సతీష్, కిరణ్, ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

- **కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం**
- **పేద కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త**




**కోదాడ - అక్టోబర్ 15 (సత్యనిష్ఠ)** భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కలాం జయంతి సందర్భంగా కోదాడ పట్టణం గాంధీ పార్క్ లో ఉన్న కలాం విగ్రహానికి స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తో కలిసి కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎక్కడో పేద కుటుంబంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారని అన్నారు. రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననల ను అందుకుని ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించు కున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ట్రస్టు సభ్యులకు ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చీఫ్ అడ్వైజర్ పైడిమరి సత్తిబాబు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరినే ఉమా, శ్రీధర్, చారుగండ్ల రాజశేఖర్, కుక్కడుపు బాబు, యాదా సుధాకర్, వెంపటి వెంకటరమణ, గుడిగుట్ల సాయి, వెంపటి ప్రసాద్, చీటర్ల హనుమంత రావు, దేవరశెట్టి శంకర్, కొండ్లె రవి,స్వామి పుల్లయ్య, పత్తి నరేందర్, బొగ్గారపు రామ్మూర్తి, పైడిమర్రి సుధాకర్, చిత్తలూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.